
చర్లపల్లిలో సమావేశంలో పాల్గొన్న నాయకులు, కమిటీ సభ్యులు

## చల్లా గెలుపు కోసం కృషి చేయాలి

నడికూడ, నవంబర్ 5 :బీఆర్ఎస్ పరకాల అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ మండల కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు భీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్‌రెడ్డి కోరారు. మండలంలోని చర్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ కమిటీ సమావేశాన్ని యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కరెంట్, తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడిన రోజుల గురించి ప్రజలకు వివరించాలన్నారు. పదేళ్ల నుంచి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి తెలపాలన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మూడోసారి ఘన విజయం సాధించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, తిప్పర్తి ప్రశాంత్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సురాబు శ్రీకాంత్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ దోమ పవన్, బీఆర్ఎస్వీ నాయకుడు గుడికందుల శివ, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కమిటీ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న 15వ డివిజన్ పోగుల ఆగయ్య నగర్ కాలనీవాసులు

## చల్లా ధర్మారెడ్డికే మా ఓట్లు

**పోగల ఆగయ్యనగర్ కాలనీవాసుల ఏకగ్రీవంగా తీర్మానం**

గీసుగొండ, నవంబర్ 5 : గ్రేటర్ 15వ డివిజన్‌లోని పోగల ఆగయ్య నగర్ కాలనీ వాసులంతా తమ ఓట్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికే వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు ఆకుల మనోహర్, సుంకరి మనీషా శివకుమార్ మాట్లాడుతూ ధర్మారెడ్డి గెలిస్తేనే కాలనీవాసుల సమస్యలు తీరుతాయన్నారు. గత పాలకులు తమను పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ధర్మారెడ్డి సహకారంతో కాలనీ అభివృద్ధి చెందుతోందన్నారు. ఎవరు వచ్చినా తమ ఓట్లన్నీ బీఆర్ఎస్‌కే వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, నాయకులు గజ్జిరాజు, శ్రవణ్, ఉజ్వల్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రచారం

సంగెం, నవంబర్ 5 : సంగెం మండలంలో సోమవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి తెలిపారు. తిమ్మాపురం గ్రామంలో ఉదయం 6 గంటలకు, గాంధీనగర్‌లో 7 గంటలకు, కొత్తగూడెంలో 8 గంటలకు ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

## చల్లా ధర్మారెడ్డిని గెలిపించుకుందాం

**సంగెం జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి**

సంగెం, నవంబర్ 5 : పరకాల ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డిని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గవిచర్ల, కాట్రపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అత్యధిక ఓట్లు వేసేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పులుగు సాగర్‌రెడ్డి, దొనికెల శ్రీనివాస్, నాయకులు పురుషోత్తం, శంకర్, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

# పరకాలలో ఖాళీ అవుతున్న విపక్షాలు

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు


పరకాల : బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి


దామెర : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, నవంబర్ 5 : నియోజకవర్గం వ్యాప్తంగా విపక్ష పార్టీలు ఖాళీ అవుతున్నాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బండారి నారాయణ, వెల్లంపల్లి గ్రామానికి చెందిన నేతాని ప్రభాకర్ రెడ్డి ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విపక్షాలు కనుమరుగవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందన్నారు. కార్యక్రమంలో మాదారం, పరకాల పీఏసీఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, గుండెబోయిన నాగయ్య, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొల్లె భిక్షపతి, ఏఎంసీ మాజీ చైర్మన్ బొజ్జం రమేశ్ పాల్గొన్నారు.

**మళ్లీ బీఆర్ఎస్‌దే ప్రభుత్వం**

గీసుగొండ : అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తిరుగుతూ దొంగ ప్రచారాలు చేస్తున్నారన్నారు. వారి మాటలు నమ్మవద్దన్నారు. పార్టీలో చేరిన వారిలో భూక్యా రాజు, భూక్యా రాకేశ్, లకావత్ గణేశ్, లకావత్ రాజు, భూక్యా రాజు, భూక్యా వీరన్న, భూక్యా వెంకటి, మూడు అజయ్, మాలోత్ విక్రమ్, లకావత్ గణేశ్, వాంకుడోత్ రాకేశ్, భూక్యా రాజ్‌కుమార్, బోడ నాగరాజు, బోడ గణేశ్, మాలోత్ వంశీ, వాంకుడోత్ నర్సింహ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకతి నాగేశ్వర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, ఊకల్ సొసైటీ వైస్ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శిరిశె శ్రీకాంత్, నాయకులు జూలూరి లెనిన్, గుగులోత్ రాజు పాల్గొన్నారు.

**మనుగొండ రజక సంఘం మద్దతు**

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన 100 మంది రజక కులస్తులు మూకుమ్మడిగా ఆదివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రజక కులస్తులకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో కులవృత్తులు ధ్వంసమయ్యాయన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే పాత రోజులు మళ్లీ వస్తాయన్నారు. సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. పార్టీలో చేరిన వారిలో చాపర్తి సమ్మయ్య, చాపర్తి రాజు, నాగరాజు, సాంబయ్య, చేరాలు, రంజిత్, సుధాకర్, సారయ్య, మొగిలి, సూరయ్య, సుధాకర్, కొమ్మాలు, నర్సింహారాములు, సూరయ్య, లచ్చయ్య, సదానందం, నర్సయ్య, ఎల్లయ్య, అశోక్, మహేందర్, సమ్మయ్య, కుమార్, సురేశ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, పార్టీ మండల కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు బేతినేని వీరరావు, కాయిత భిక్షపతి, నాయకులు రడం భరత్, గజ్జి రవి, వర్కాల మోహన్, రాజు, సమ్మయ్య, బొందాలు, పరశురాములు, సుధాకర్, రాజ్‌కుమార్, శ్రవణ్ పాల్గొన్నారు.

**దమ్మన్నపేట నాయకులు..**

దామెర : మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాండవుల శ్రీనివాస్, భానుప్రసాద్, తెగుళ్ల వెంకటేశ్‌తోపాటు పలువురు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్యాల రాణీ రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ పాండవుల భిక్షపతి, పీఏసీఎస్ డైరెక్టర్ దుబాసి అనిల్, దుబాసి నవీన్, పాండవుల రాజు పాల్గొన్నారు.

**కృష్ణానగర్ నాయకులు..**

సంగెం : మండలంలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యుడు మేకల చంద్రమౌళి, బూత్ కమిటీ అధ్యక్షులు నీలం ప్రశాంత్ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడారి మోహన్, ముడుసు శ్రీనివాస్‌రెడ్డి, మేకల ఓదెలు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


గీసుగొండ : కాంగ్రెస్ కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి


సంగెం : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

# ప్రచార హోరు.. పథకాల జోరు

- ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు
- అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండా
- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్


పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు (ఫైల్)

పరకాల, నవంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఒక వైపు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామగ్రామాన ప్రచారం నిర్వహిస్తుండగా, మరో వైపు బీఆర్ఎస్ శ్రేణులు కూడా ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు ఎలా ఉపయోగపడ్డాయో, వారు ఏమేర లబ్ధి పొందారో వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధే ప్రథమ ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మౌలిక వసతులను ప్రజలకు వివరిస్తున్నారు.

**మ్యానిఫెస్టో, పథకాలు వివరిస్తూ..**

బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ ప్రచారంలో నిమగ్నమయ్యారు. పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ నెల 2న నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రచారం చేస్తున్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలు, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కాగా, బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంతో దూకుడు పెంచడంతో విపక్షాలు బేజారవుతున్నాయి. విపక్ష పార్టీలపై ప్రజలకు నమ్మకం లేకపోవడంతో వారి ప్రచారానికి పెద్దగా స్పందన రావడం లేదు. ఈ నేపథ్యంలో విపక్ష పార్టీల నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపేందుకు గులాబీ కండువా కప్పుకుంటున్నారు.

**బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్..**

నియోజకవర్గంలో అన్ని వర్గాల నుంచి బీఆర్ఎస్‌కు మద్దతు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరుగడంతో పాటు రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రజల్లో నమ్మకం పెరిగింది. నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మకమైన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, పరకాల రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంతో పాటు వంద పడకల దవాఖాన, గ్రామగ్రామానికి లింక్ రోడ్లు, గ్రామాల్లో మెరుగైన మౌలిక వసతులను కల్పించారు. దీంతో పలు గ్రామాలు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందాయి. ఈ అంశాలు బీఆర్ఎస్ పాలనపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించాయి. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారు.